మంత్రి సవితమ్మ చేతుల మీదుగా....

## మంగళ కౌశిక ద్వాదశ పోస్టర్లు విడుదల




పోస్టర్ ను విడుదల చేస్తున్న మంత్రి.

**గోరంట్ల అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రాప్తాడు పెనుగొండ సోమందేపల్లి గోరంట్ల మండలాల్లోని దళిత వాడల్లోని ఆలయాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మంగళ కౌశిక ద్వాదశ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీటీడీ ధర్మచారులు శివరాం తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితమ్మ చేతుల మీదుగా ఆదివారం గోరంట్ల పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ రెండవ తారీఖున గోరంట్ల మండలంలోని వానవోలు గ్రామంలో దళిత వాడలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో టిటిడి ఆధ్వర్యంలో మన గుడి పేరుతో జిల్లాలోని నాలుగు మండలాల్లో ఏకకాలంలో ప్రతి ఏడాది నిర్వహించేది ఇందులో భాగంగా ఈయడాది సతం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఈ కార్యక్రమాల్లో చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కోలన్న బృందం, కళాకారుల బృందాలు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం

- కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు



సిమ్స్ ఆసుపత్రి ప్రారంభోత్సవములో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం అక్టోబర్ 26 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కేంద్రంలో అదునాతన శస్త్ర చికిత్సల పరికరాలతో నిర్మించిన మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి సిమ్స్( సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సహచర ఎమ్మెల్యేలతో కలసి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పుష్పగుచ్ఛమిచ్చి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రిని, పలు ల్యాబ్ లను రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

## జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బ్రహ్మాసముద్రం మండలం విద్యార్థిని శకుంత

**బ్రహ్మ సముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థిని శకుంతల

యస్ జి య ఫ్ ఐ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి లో ఈనెల 23, 24 తేదీలలో తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించిన అండర్ 19 అథ్లెటిక్స్ విభాగంలో బ్రహ్మ సముద్రం మండల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని జీ.శకుంతల రాష్ట్రస్థాయిలో (త్రిపుల్ జంప్లో మొదటి స్థానం) (100 మీటర్స్ పరుగులో రెండవ స్థానం) (లాంగ్ జంప్లో మూడవ స్థానం) (4 400 రిలే లో రెండవ స్థానం) నిలిచి ఏకంగా నాలుగు పథకాలు సాధించడం జరిగింది. విద్యార్థిని వచ్చే నెల హర్యానా రాష్ట్రంలో 16 నుండి 20 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటుందని ప్రిన్సిపల్ చంద్రమోళి పిఈటి ఇబ్రహీం ,హుస్సేన్ తెలియజేశారు విద్యార్థిని ఉపాధ్యాయుల బృందం విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు ఈ సందర్భంగా విద్యార్థిని ప్రసంగిస్తూ నేను మా తల్లి తండ్రులు అయిన బాలరాజు నింగమ్మ ల ప్రోత్సాహం మరియు పీఈటైనటువంటి ఇబ్రహీం ట్రైనింగ్ తోజాతీయ స్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషం గా ఉందని తెలియజేయడం జరిగింది.

## నూతన వధువరులను ఆశీర్వదించిన మండల కన్వీనర్ శ్రీరాములు



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం అక్టోబర్ 26 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం ఎరడికేర గ్రామానికి చెందిన ఐ టీడీపీ ఛాంపియన్ ఏడికి రా ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ ఆహ్వానం మేరకు ఎరడికేర గ్రామంలో శ్రీ గురు తిప్పేరుద్రస్వామి దేవస్థానంలో జరిగిన మల్లేష్ వెడ్స్ సునీత ల వివాహ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు పాల్నబడ్ల శ్రీరాములు ఈ కార్యక్రమంలో క్లస్టర్ 2 నాగరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, డీలర్ సంఘం అధ్యక్షుడు కురిమల్లి, ఐ టిడిపి మండల అధ్యక్షుడు బజ్జన్నగౌడ, టీడీపీ సీనియర్ నాయకులు, బుడెన్ షాబ్ వన్నూరుస్వామి, షఫీ, వెంకటేశులు,యూనిట్ ఇంచార్జ్ తిప్పేస్వామి, దాదాపీర్, అంజి, టీ తిప్పేస్వామి, మాజీ అయకట్ట ప్రెసిడెంట్ చిక్కాన్న,ఫీల్డ్ అసిస్టెంట్ తిప్పేస్వామి, కార్యకర్తల్లో తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పంట సాగు కోసం...సాగుబడి పూజలు

**గోరంట్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

గోరంట్ల మండలం పాలసముద్రం చెరువు మరువ పారిన సందర్భంగా ఆదివారం పంట సాగు చేయడానికి ముందు చేసే సాగుబడి కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నరసింహులు, జయచంద్రరెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు హరినాథ్రెడ్డి, పాలసముద్రం సింగిల్ విండో ప్రెసిడెంట్ జయచంద్ర, బత్తల శ్రీనివాస్రెడ్డి, రామలింగారెడ్డి, భయపరెడ్డి, మనోహర్, సామలపల్లి శివప్ప, ఈశ్వరప్ప, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



సాగుబడి కార్యక్రమాలు నిర్వహిస్తున్న రైతులు

## విగ్రహ ప్రతిష్టాపనకు విరాళం వితరణ

- వాల్మీకి సంఘం అధ్యక్షులు



విరాళం ఇస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

**డి.హిరెహాళ్ అక్టోబరు 26 ప్రభాతావార్త**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహప్ర తిష్టాపనకు విరాళం వితరణ చేశారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో ఆ సేవా సమితి ఉప కార్యదర్శి పై తోట రఘు, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులతో కలిసి ఆయన విరాళం అందజేశారు. గుమ్మగట్ట మండలం కే.పీ.దొడ్డి గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం సభ్యులు గ్రామంలో మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్ళి విరాళం కోరారు. అందుకు సమ్మతించిన ఆయన వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరఫున మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహా ప్రతిష్టాపనకు ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులకు రూ.10100లు విరాళామందించి ఎలాంటి గొడవలకు తావివ్వకుండా మహర్షి శ్రీ వాల్మీకి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. విరాళం అందుకున్న ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు నాగరాజు, కుశాల్, తిమ్మప్ప, ఈరన్న, పాలయ్య, మల్లికార్జున, రామాంజనేయులు మాట్లాడుతూ విరాళం అడిగిన వెంటనే కుల, మత రాజకీయాల కతీతంగా తన వంతు సహాయంగా విరాళం అందించి మానవతా దృక్పథం ను చాటుకున్నారని వారు కొనియాడారు. తాను కష్టించి సంపాదించిన సంపాదనలో ఉత్సవాలకు, దేవాలయాలకు, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు, పేదల వివాహాలకు, అన్న సంతర్పణ కార్యక్రమాలకు కాదు, లేదు అనకుండా విరాళం వితరణ చేయడం ఆయనకే సాధ్యమని వారు పేర్కొన్నారు. విరాళం అందిస్తూ అన్ని సామాజిక వర్గాల వారి నుండి మనసున్న వ్యక్తిగా మన్ననలు పొందడం అభినందించదగ్గ విషయమని వారు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు విశ్రాంతి ఆర్మీ ఉద్యోగి వాల్మీకి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, రఘు నాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

**డి.హిరెహాళ్ అక్టోబరు 26 ప్రభాతవార్త**



నూతన దంపతులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప వివా హ వేడుకల్లో పాల్గొని నూతనదంపతులను ఆశీర్వదించారు. ఆదివారం ఆయన ఆ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సభ్యులు, మిత్రులతో కలిసి రాయదుర్గం మండలం 74 ఉదేగోళం మద్దానేశ్వరస్వామి కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. కంపం వారి పెండ్లి పిలుపు మేరకు ఆనంద్ బాబు, భారతి దంపతుల ఆహ్వానంతో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు వై. అనిల్, శ్రావణిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప, అజయ్ టైలర్ రఘు, మిత్రులు న్యాయవాదులు సూర్యజాన్సన్, రఘునాయక్, విశ్రాంతి ఉద్యోగి గొల్ల గోపాల్ పాల్గొన్నారు.

## వంతెనపై గుంతలు పూడ్చివేత

**కంబదూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**




జేసిబీ తో రోడ్డుపై గుంతలను పూడ్చి వేస్తున్న దృశ్యం

కంబదూరు మండలం నూతిమడుగులో ప్రమాదం అంచున పెన్నా నది వంతెన అనే కథనం ఈనెల 26 వ తేదీన తెలుగు జాతీయ వార్త దినపత్రికలో ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన మండల తహశీల్దార్ బాలకిషన్ పెన్నా నది వంతెన పై ఏర్పడిన గుంతలను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో సంబంధిత అధికారులు ఆదివారం ఉదయం యంత్రాల సహాయంతో వంతెన రోడ్డుపై ఉన్న గుంతలను రాళ్లు ,మట్టితో పూడ్చి వేసి తాత్కాలిక మరమ్మత్తుల పనులు చేపట్టారు.వంతెన పునర్ నిర్మాణం కోసం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని రోడ్లు భవనాల శాఖ ఏఈ జహ్నావి వార్త పత్రికకు తెలిపారు.

## పొంచి ఉన్న ప్రమాదాలు

**ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్న విద్యుత్ అధికారులు**

**బిల్లుల సేకరణలో ముందు సమస్యల పరిష్కారంలో వెనుక**

**శెట్టూరు,అక్టోబర్ 25, ప్రభాతవార్త**



శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభం

శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలు వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని ఆగ్రామ ప్రజలు ఎంపీటీసీ జియల్.లింగప్ప అన్నారు. మండల పరిధిలోని ములకలేడు గ్రామం బీసీ కాలనీలో సుమారు పది విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరాయి. దాదాపుగా 1972 సంవత్సరం లో నియమించిన విద్యుత్ స్తంభాలు ఆ స్తంభలే ప్రమాద ఘంటికలుగా మారాయి ఎప్పుడు కూలిపోతాయోనన్న పరిస్థితి లో బీసీ కాలనీ నివాసితులు భయాందోళన చెందుతున్నారు.ఈ విషయంపై విద్యుత్ అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా ఇచ్చిన ఫిర్యాదుకు నేటికి న్యాయం జరగలేదన్నారు. బిల్లుల వసూళ్ళలో మాత్రం ప్రత్యేక చొరవ తీసుకుని ప్రజల దగ్గరా రైతుల దగ్గరా వసూళ్లు చేస్తున్నారు. సమస్యల పరిష్కారం లో మాత్రం తెల్ల కాగితాలకే పరిమితం అన్నట్లు మండలంలో విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆకాలనీ వాసులు మండిపడ్డారు.ఈ విషయం పై తాత్కాలిక ఏఈ భరత్ యాదవ్ ను వివరణ కోరగా..... ఈ సమస్యపై ఎంపీటీసీ లింగప్ప నాకు తెలిపారు వెంటనే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అలాగే మండలంలో ఏ గ్రామంలో ఈ సమస్య ఉన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకెళ్తానన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక..

**పరిగి అక్టోబర్ 26( ప్రభాతవార్త):**

స్థానిక మండల కేంద్రమైన పరిగి తహసిల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుంది అందరూ మండల అధికారులు హాజరుగా ఉంటారు కావున అర్జీదారులు శ్రమకోర్చి జిల్లా కార్యాలయంనకు వెళ్లాల్సిన అవసరం లేదు తహసిల్దార్ కార్యాలయంలోనే అర్జీ నమోదు చేసి రసీదు పొందవచ్చు విచారణ చేసి సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకోబడునని ఒక ప్రకటనలో తహసిల్దార్ హసీనా సుల్తానా తెలియజేశారు.

## గుత్తి కోట అభివృద్ధికి సహకరించండి

- గుత్తి వాసి తెలంగాణ సిఎస్కు వినతి



తెలంగాణ సిఎస్కు గుత్తి కోట పుస్తకం అందిస్తున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో చారిత్రక నేపథ్యం కలిగిన గుత్తి కోట అభివృద్ధికి సహకరించాలని గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్చౌదరి తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు. గుత్తి పట్టణం కోట ప్రాంతానికి చెందిన రామకృష్ణారావు తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయనను కలసిన విజయ భాస్కర్చౌదరి స్థానికంగా గుత్తి వాసులైన మీకు గుత్తి కోట ప్రాముఖ్యత గురించి అవగాహన ఉందని గుర్తు చేశారు. ఈ మేరకు ఆయనకు కోట చివరి రాజ వంశముకు చెందిన మురారిరావు చరిత్ర గ్రంథాన్ని అందజేశారు. తమ వంతుగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించాలని కోరారు. గుత్తి కోటకు పర్యాటక ప్రాంత హోదా కల్పించి, పురాతన కట్టడాలను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సిఎస్కు విజ్ఞప్తి చేశారు. ఇందుకు తెలంగాణ సిఎస్ సానుకూలంగా స్పందించారని చౌదరి తెలిపారు.

## అల్లుడుని పొడిచిన మామ



బాధితునికి చికిత్స అందిస్తున్న దృశ్యం

**గుత్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ప్రమాదవశాత్తు గాయపడిన తను మేనత్తను మామ సరిగా చూసుకోవడం లేదని ఘర్షణకు దిగిన అల్లుడు హరిని మామ పుల్లన్న కత్తితో పొడిచాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలం లోని తొండపాడు గ్రామానికి చెందిన బోయ పుల్లన్న భవాని అనే మహిళను ద్వితీయ వివాహం చేసుకున్నాడు. ఆమె గత రెండు నెలల క్రితం రజాపురం గ్రామ సమీపంలో ఆటో బోల్తా పడి గాయాలపాలైంది. ఈ నేపథ్యంలో రాత్రి ఆమె మేనల్లుడు బోయ హరి మామ అయిన పుల్లన్నతో ఆమె ఆరోగ్యం వ్యవహారంపై వివాదానికి దిగాడు. తన మేనత్తను సరిగా చూసుకోవడం లేదంటూ మామ అయిన బోయ పుల్లన్నతో ఘర్షణ పడగా, ఆవేశంలో మామ అల్లుడు హరిని కత్తితో పొడిచాడు. బాధితున్ని స్థానికంగా చికిత్స అనంతరం జిల్లా కేంద్రం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్రమణదారులకు నోటీసులు జారీ



ఆక్రమణదారులకు జారీ చేసిన నోటీసు

**గుత్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలోని గాంధీచౌక్ నుండి ఆర్టీసి బస్టాండ్ వరకు ఆర్అండ్బి రహదారిని ఆక్రమించిన 36 మంది ఆక్రమణదారులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. రోడ్డు విస్తరణ, డ్రైనేజీల ఏర్పాటు తదితర ప్రజా సౌకర్యార్థం రహదారి ఆక్రమించుకుని దుకాణాలు నిర్మించుకున్న వారిని తొలగించాలని ఆర్అండ్బి అధికారులు రెవెన్యూ శాఖకు ప్రతిపాదించారు. ఈ మేరకు మండల సర్వేయర్, మున్సిపాలిటీ సర్వేయర్, ఇచ్చిన నివేదిక మేరకు రెవెన్యూ అధికారులు అక్రమదారులకు ఏపి భూ ఆక్రమణ చట్టం యాక్ట్ 1905లో సెక్షన్ 7 ప్రకారం అక్రమణలను 15 రోజులలోగా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని వారికి నోటీసులు జారీ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటీసులో పేర్కొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**గుంతకల్లు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్రగౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వేడుకల్లో బిసి సెల్ అధికార ప్రతినిధి పవన్కుమార్గౌడ్, నాయకులు ముక్కన్నగారి రామాంజనేయులు, కురుబ చంద్రశేఖర్, అనిల్కుమార్గౌడ్, ముక్కన్నగారి మధు, పాత కొత్తచెరువు శీన, సాంబశివ, బండి లక్ష్మీదేవి, గంగాధర్, వీరు, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఉరగాద్రి బాలోత్సవం-2025 ఆటల పోటీలు



చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులను వెలికి తీయడానికిగాను నిస్వార్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉరగాద్రి బాలోత్సవం-2025 పోటీలు ఆదివారం పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నవంబర్ 9 వరకు శని, ఆది వారాల్లో జరుగనున్న పోటీల్లో భాగంగా నిస్వార్థ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వెంకట్ అధ్యక్షతన స్కిప్పింగ్, రంగోలి, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్ పోటీలు జరుగగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి గవిమఠ సంస్థానం ఉత్తరాధికారి డా॥కరిబసవ రాజేంద్రస్వామి, హావళిగి జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్మోహన్ విశిష్ట అతిథులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు తమకు ఆసక్తి కల్గిన అంశాల్లో రాణించడానికి ప్రయత్నించాలన్నారు. అప్పుడే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పోటీలకు వివిధ పాఠశాలల నుండి 500 మంది వరకు విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిస్వార్థ ఫౌండేషన్ సభ్యులు సునీత, శ్రీదేవి, శైలజ, భారతి, నీలిమ, మౌనిక, శంకరయ్య, శ్రీనివాస్, చంద్రమోహన్, శర్మాస్, సురేష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎబిఆర్ నుండి 2 స్పిల్ వే గేట్ల ద్వారా 1,000 క్యూసెక్కుల నీరు విడుదల

డ్యాం భద్రత దృష్ట్య దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు



రెండు గేట్ల ద్వారా నీరు దిగువకు విడుదల చేస్తున్న దృశ్యం

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

డాక్టర్ కె.ఎస్ పెన్నహోబిలం రిజర్వాయర్ నుండి ఆదివారం 2 స్పిల్ గేట్ల ద్వారా దిగువకు 1,000 క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు. డ్యాం పూర్తి నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (433 మీటర్లు) కాగా ప్రస్తుతం డ్యామ్ లో 5.443 టీఎంసీలకు (435.900 మీటర్లు) చేరుకోవడంతో డ్యాం భద్రత దృష్ట్య అధికారులు నీటిని ఎంపీఆర్ కు విడుదల చేస్తున్నారు. డ్యాంకు ప్రస్తుతం 550 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వస్తుండగా మోపిడి లింక్ ఛానల్ ద్వారా హెచ్ఎల్సీ నుండి 150 క్యూసెక్కులు, జీడిపల్లి జలాశయం నుండి హంద్రీనీవా ద్వారా 400 క్యూసెక్కుల నీరు వస్తోందని అధికారులు తెలిపారు. డ్యాం నుండి 420 క్యూసెక్కుల అవుట్ ఫ్లో కొనసాగుతోందని వివరించారు. రెండు స్పిల్ వే గేట్లను ఎత్తి నీటిని విడుదల చేసే కార్యక్రమంలో డ్యాం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మీదేవి, రేణుక లతోపాటు డ్యాం సిబ్బంది శ్రీకాంత్, అనిల్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వాతావరణ హెచ్చరికలు గమనించి పంట కోతలు చేపట్టాలి

-ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ఏడీఏ ఎస్.సత్యనారాయణ

రైతులు వాతావరణ హెచ్చరికలను దృష్టిలో పెట్టుకొని వేరుశెనగ, కంది, మొక్క జొన్న, వరి, జొన్న పంట కోతలు చేపట్టాలని ఉరవకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.సత్య నారాయణ తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. వాయు గుండాలు, అల్పపీడనాలు ఉన్న సమయంలో పంట కోతలను నాలుగైదు రోజులు లేదా వారం వాయిదా వేసుకుంటే నష్టం కలుగదన్నారు. పంట కోసిన తరువాత తడిసిన ఒడెలకు, ధాన్యానికి ప్రభుత్వం ద్వారా ఎటువంటి పంట నష్టపరిహారం రాదన్నారు. పంట కోతలకు ముందే పంట పొలంలో ఉండగానే ప్రకృతి వైపరిత్యాలతో నష్టం కలిగినపుడు ప్రభుత్వం పరిహారం అందిస్తుందన్నారు.

## మగ్గం గుంతల నుండి ఉబికి వస్తున్న వర్షపునీరు..!

-ఉత్పత్తి ఆగిపోయి ఇబ్బందులు పడుతున్న చేనేతలు

**ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మగ్గం గుంతలో కనిపిస్తున్న వర్షపు నీరు

వాయుగుండం ప్రభావంలో నాలుగు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు ఉరవకొండ పట్టణంలోని ఇందిరా నగర్ తదితర కాలనీల్లో చేనేత మగ్గం గుంతల నుండి వర్షపునీరు ఉబికి వస్తుండటంతో చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలోని 5,7 లైన్లో మగ్గం గుంతల నుండి నీరు వస్తుండటంతో ఉత్పత్తి ఆగిపోయిందని మరో 15 రోజులపాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని బాధిత చేనేత కార్మికులు మద్దిలేటి శంకర, లక్ష్మిదేవి, పోసా శివశంకర్, గెన్నె నాగరాజు, గెన్నె ఉమాదేవి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని భారీ వర్షాలు కురిస్తే భారీ నష్టం జరుగుతుందని అంటున్నారు. ఉత్పత్తి ఆగిపోయింది కాబట్టి ఆదాయం కూడా లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రభుత్వం పరిహారంతోపాటు నిత్యవసర వస్తువులను అందించాలని కోరుతున్నారు.

## కళాశాలలో విద్యార్థులు ఫుల్

- రెగ్యులర్ అధ్యాపకులు నిల్ - కాంట్రాక్ట్ లెక్చరర్లతోనే విద్యా బోధ




**అమరాపురం అక్టోబర్ 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు విద్యార్థులు ఫుల్ గా ఉన్న రెగ్యులర్ అధ్యాపకులు నిల్ గా మారింది. ప్రస్తుతం జూనియర్ కళాశాలలో మొత్తం 20 పోస్టులకు గాని కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు జూనియర్ అసిస్టెంట్ మాత్రమే రెగ్యులర్ గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం కళాశాలలో 331 మంది విద్యార్థులు ఎంపీసీ,బైపిసి, సిఇసి ,హెచ్ ఈ సి కోర్సులో విద్యార్థులు చదువుతున్నారు. 11 మంది రెగ్యులర్ లెక్చరర్ల పోస్టులు ఉండగా ఒక్కరు కూడా రెగ్యులర్ స్టాఫ్ లేకపోవడంతో ఎనిమిది మంది కాంట్రాక్ట్ లెక్చరర్ లతో పాటు ముగ్గురు గెస్ట్ ఫ్యాకల్టీ లతో కళాశాలలో విద్యాబోధన కొనసాగుతున్నది. అదేవిధంగా రికార్డులను కూడా నమోదు చేసే రికార్డు అసిస్టెంట్లు కానీ వివిధ పోస్టులు అన్ని ఖాళీగా ఉండటంతో ప్రిన్సిపాల్ మరియు ఉన్న కాంట్రాక్ట్ లెక్చరర్ లతోనే రికార్డులు ఇతర కార్యాలయ పనులను నిర్వహించే పరిస్థితి జూనియర్ కళాశాలలో నెలకొన్నది. ప్రస్తుతం కళాశాలలో సీనియర్ అసిస్టెంట్1, టైపిస్టు 1, రికార్డ్ అసిస్టెంట్ లు2. అటెండర్2, లైబ్రరీయన్1, ఫిజికల్ డైరెక్టర్1 వంటి బోధనేతర సిబ్బంది పోస్టులు కూడా ఖాళీగా ఉండడంతో జూనియర్ కళాశాలలో సమస్యల వలయంగా మారింది. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడంతో పాటు జిల్లాలోనే అడ్మిషన్ల పరంగా ప్రథమ స్థానంలో ఉన్నా కూడా రెగ్యులర్ పోస్టుల ఖాళీగా ఉండడం సమస్యగా మారింది. సంబంధిత ఉన్నదా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలలో ప్రధాన సమస్యలను తీర్చి భవిష్యత్తులో విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించడానికి తోడ్పడి, ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుచున్నారు

## నేడు విగ్రహ ప్రతిష్టాపనకు భారి స్థాయిలో తరలిరండి

**అమరాపురం అక్టోబర్ 26 ప్రభాత వార్త**

మడకశిర నియోజకవర్గంలోని బేగార్లపల్లి గ్రామం నందు నేడు అనగా సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 15 మంది ఎమ్మెల్యేల సమక్షంలో జరిగేఅంబేద్కర్ మరియు బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మండలం నుండి అత్యధిక సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని అమరాపురం మండల టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ యువ నాయకుడు మంజు తారక్ పేర్కొన్నారు. మహనీయుడు అంబేద్కర్ మరియు జగజ్జీవన్ రావు లని వీరి విగ్రహ ప్రతిష్టాపనకు ప్రతి గ్రామం నుండి అత్యధిక సంఖ్యలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలతో పాటు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మానవత్వం ముందు భయం జయించిన ధర్మవరం యువత

- మీలాంటి యువతే దేశభవిష్యత్తుకు ఎంతో అవసరం
- కర్నూల్ బస్సు ఘటనలో ప్రాణాలను కాపాడిన ధర్మవరం యువకులను సన్మానించిన మంత్రి సత్యకుమార్

ధర్మవరంటౌన్, అక్టోబరు 26 ప్రభాతవార్త



యువకులను సన్మానించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

కర్నూల్ వద్ద రెండురోజుల క్రితం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో పదిమందికి పైగా ప్రాణాలను కాపాడిన ధర్మవరం య వకులను రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ సన్మానించారు. ఈ మేరకుఆదివారం మంత్రి సత్యకుమార్యాదవ్ కర్నూల్ బస్సు ఘటనలో ప్రయాణీకులను కాపాడిన హరీష్ కుమార్, జ్ఞానేంద్ర, వంశీల ఇళ్లకు వెళ్లి అభినందిం చి శాలువాతో సత్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో ఉన్న వేళ, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బస్సులో చిక్కుకు న్నప్రయాణీకులను బయటకు లాగి రక్షించిన ఈ యువకుల చర్య మానవత్వానికి, దైర్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. సమాజంలో ఇలాంటి దైర్యవంతులైన యువకులు ఉండటం గర్వకారణమన్నారు. ప్రాణాలు ప్రమాదంలో ఉన్నప్పటికీ వారుచూపిన సేవా మనోభావం ప్రతి యువతకు ఆదర్శమన్నారు. మానవత్వం ముందు భయాన్ని జయించడం, సేవా తపనతో ముందుకు రావడం అన్నది వీరోచిత చర్య అన్నారు.మీలాంటి యువత దేశ భవిష్యత్తుకు ఎంతో అవసరమన్నారు.

# పేదలకు వైద్య, విద్య దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి



రచ్చబండలో సంతకాలు సేకరిస్తున్న తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

తాడిమర్రి అక్టోబర్ 26 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వంమెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం దుర్మార్గం అని ఈ చర్యల వల్ల పేదలకు వైద్య విద్య అందని ద్రాక్షగా మిగులుతుందని వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి పేదలకు తీవ్ర అన్యాయం జరిగేలా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు.గ్రామంలో ఇంటింటికి వెళ్లి మెడికల్ కళాశాలలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలనుఎండగట్టారు. ఈ సందర్భంగా తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నిర్ణయం వల్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతారని ఫీజులు భరించలేని విధంగా పెరుగుతాయని ఆవేదన చెందారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్యం అందకుండా పోతుందని ప్రజా ఆరోగ్య వ్యవస్థ క్షీనిస్తుందని అన్నారు. ఈ చర్యల వల్ల సుమారు లక్ష కోట్ల రూపాయల విలువచేసే ప్రజల ఆస్తులు ప్రైవేటుపరం అవుతాయని, ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజలను దోచుకునే అవకాశం ఏర్పడుతుందని విమర్శించారు. కావున ప్రభుత్వం వెంటనే మేల్కొని మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజనేయులు, మాజీ సచివాలయ కన్వీనర్లు అల్లే సాయినాథరెడ్డి, మల్లప్ప గారి మాధవరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ బాబా ఫక్రుద్దీన్, ఎంపీటీసీ లక్ష్మన్న, మద్దలచెరువు ఆదినారాయణ రెడ్డి, సల్లాపురం బాల రమణారెడ్డి, సిద్దే రవి చంద్రారెడ్డి, సిద్దే చంద్రశేఖర్ రెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు, మల్లప్ప గారి రామచంద్రారెడ్డి, పాపి రెడ్డి గారి రవీంద్రారెడ్డి, చింతకాయల రెడ్డప్ప, గంగిరెడ్డి, ఆర్వేటి శివ, దేవర సూరి, అగ్రహారం రాజప్ప, చందమామ గంగాధర్, తోపాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రకృతి వ్యవసాయ సి.టి మరియు ఐ.ఓ రైతు నేస్తం అవార్డు పట్ల హర్షం



అవార్డు అందుకుంటున్న దృశ్యం

అమరాపురం అక్టోబర్ 26 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయ కేంద్రం సి.టి మరియు ఐ.ఓ లక్ష్మనాయక్ కి రైతు నేస్తం అవార్డు రావడం పట్ల ప్రకృతి వ్యవసాయ కేంద్రం ఎం ఎం టి ఎల్ రమేష్ మరియు మండలాల జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని రైతు నేస్తం శ్రీ ముప్పావరపు ఫౌండేషన్ వారిచే రైతు నేస్తం పురస్కారం 2025 అవార్డును లక్ష్మానాయక్ కి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు రసాయన రహిత వ్యవసాయంలో ప్రోత్సహిస్తున్నందుకు ఈ అవార్డును అందుకోవడం హర్షించదగ్గ విషయమని భవిష్యత్తులో మరిన్ని అవార్డులను అందుకోవాలని ఈ సందర్భంగా ఎంఎంటిఎల్ రమేష్ మరియు జడ్.పి.ఎన్.ఎఫ్ సిబ్బంది తెలియజేశారు.

# మైలారంపల్లి పొలాల్లో కనిపించిన అరుదైన హేమర్ హెడ్ స్నేక్

-వింత జీవిని చూసి ఆశ్చర్యపోయిన రైతులు

ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మైలారంపల్లి పొలాల్లో కనిపించిన అరుదైన హేమర్ హెడ్ స్నేక్

మండల పరిధిలోని మైలారంపల్లి పొలాల్లో ఆదివారం రైతులకు అరుదైన హేమర్ హెడ్ స్నేక్ కనిపించింది. నెమ్మదిగా పాకుకుంటూ వెళుతున్న నల్లటి పామును చూసి భయాందోళనకు గురైన రైతులు ఆశ్చర్యచకితులయ్యారు. ఈ అరుదైన వింత పాము తల సుత్తి ఆకారంలో ఉండటంతో దీన్ని హేమర్ హెడ్ వర్మ్గా అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ హేమర్ హెడ్ వర్మ్లు సాధారణంగా నల్లగా లేదా గోధుమ రంగులో ఉంటాయని ఇవి 20 నుంచి 30 సెంటీమీటర్ల పొడవు పెరుగుతాయని చెబుతున్నారు. ఈ పాము విషపూరిత పురుగని దీన్ని చేత్తో తాకకుండా ఉండటం మంచిదని సూచిస్తున్నారు. హేమర్ హెడ్ వర్మ్ శరీరంలో న్యూరోటాక్సిన్ అనే విషం ఉంటుందని ఈ విషాన్ని ఉపయోగించి మట్టి పురుగులు, వానపాములను చంపుతుందని చెబుతున్నారు. ఈ హేమర్ హెడ్ వర్మ్ రెండు ముక్కలుగా వేరుపడినా మళ్లీ కొత్తగా రూపుదిద్దుకుంటుందని అంటున్నారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మంత్రి సవిత



మైనార్టీ నేత కుటుంబ సభ్యులతో మంత్రి సవితమ్మ

గోరంట్ల అక్టోబర్ 26 ప్రభాత వార్త

తెలుగుదేశం పార్టీ మండల మైనార్టీ నేత, డీలర్, ఉర్దూ స్కూల్ కమిటీ చైర్మన్ అజంతుల్లా కుమార్తె నిశ్చితార్థ దంపతులు అరిబా అంజుమ్, నిజాం లను మంత్రి సవితమ్మ ఆశీర్వదించారు. గోరంట్ల పట్టణ సమీపంలోని గుమ్మయిగారి పల్లి వద్దగల చాంద్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ ముఖ్య అతిథిగా హాజరై వారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హస్తకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్, నిమ్మల శ్రీధర్, గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్, మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రవి మోహన్, జిల్లాల చెరువు చంద్ర,నబీ రసూల్, గిరిధర్ గౌడ్, వెంకట రంగారెడ్డి, ఈశ్వరయ్య, మల్లాపల్లి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్‌ని స్వాగతించిన తెదేపా, వడ్డెర నాయకులు



వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్‌ని సత్కరిస్తున్న కూటమి నాయకులు దృశ్యం

కొత్తచెరువు అక్టోబర్ 26 ప్రభాతవార్త

వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ గోరంట్ల లో వడ్డే ఓబ న్న విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా కొత్తచెరువులో ఆయనకు తెదేపా నాయకులు వడ్డెర్లు పూలమాలలు వేసి దుస్సాల వాలు తో ఘన స్వాగతం పలుకారు అనంతరం స్వర్గీయ ఎన్టీ రామారావు , వడ్డే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు మ ల్లెల ఈశ్వర్ పుట్టినరోజు సందర్భంగా డైరెక్టర్ వలిపి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి ఒకరికొకరి వినిపించారు అనంతరం ఆయనకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు వడ్డెర్ల పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎం.వి పాపన్న వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ . పార్లమెంట్ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్, మాజీ సర్పంచులు మాణిక్యం బాబా, క్రిష్టప్ప, తలమర్ల సింగల్ విండో ప్రెసిడెంట్ గోపాల్ రెడ్డి, స్టోర్ డీలర్ కేశప్ప, టైలర్ కొండప్ప బండ్లపల్లి రాజు, లోచర్ల పెద్దన్న, కూటమి నాయకులు కార్యకర్తలు వడ్డెర సోదరులు పాల్గొన్నారు

# గోళ్ళలో జాతీయ సేవ పథక ర్యాలీ

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ర్యాలీ చేపడుతున్న కళాశాల సిబ్బంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

కళ్యాణదుర్గం మండలం గోళ్ళ గ్రామంలో ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరంను రెండవ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో ప్రత్యేక ర్యాలీ చేపడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని తెలియజేశారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని తెలియజేస్తూ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం రోడ్లు, మురికి కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలతో అంధకారంలో కాలోనీలు



అంధకారంలో ఉన్న కాలనీ

అమరాపురం అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలో ఆలదపల్లి బీసీ కాలనీ మరియు తమ్మడేపల్లి పంచాయతీ దేవగానపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో విద్యుత్ సమస్య కారణంగా అంధకారంలో ప్రతినిత్యం రాత్రి వేళలో బయటికి రాలేని పరిస్థితి నెలకొన్నట్లు ఆయా కాలనీలోని ప్రజలు పేర్కొన్నారు. ముఖ్యంగా లో ఓల్టేజ్ తో పాటు కేబుల్ వైర్లు కాలం చెల్లిన కారణంగా సమస్యలు తీవ్రమైనట్లు ప్రజల పేర్కొంటున్నారు.ఆలదపల్లిలో రాత్రి వేళలో వీధి దీపాలు కూడా వెలగలేని దుస్థితి నెలకొనడంతో మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొన్నారు. దేవగానపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో లో వోల్టేజ్ సమస్య కారణంగా విద్యుత్ సమస్యలు తలెత్తి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. సంబంధిత లైన్మెన్ లకు మరియు విద్యుత్ అధికారులకు కూడా విన్నవించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అదనంగా ట్రాన్స్ఫార్మర్లను ను అమర్చితే మాత్రమే సమస్యలు పరిష్కారమవుతాయని కాలనీవాసులు తెలిపారు. సంబంధిత గ్రామపంచాయతీ అధికారులు, విద్యుత్తు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని కాలనీలో నెలకొన్న సమస్యను పరిష్కరించాలని ఆయాగ్రామ ప్రజలకు పేర్కొన్నారు.

# నేడు రొళ్లలో పర్యటించనున్న ఎమ్మెల్యేలు



మండల కన్వీనర్ ఈరన్న

రొళ్ల అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని రత్నగిరిలో నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చెయ్యనున్నారు. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామిలతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి 20 మంది ఎమ్మెల్యేలు ,ఎంపీలు మంత్రులు పాల్గొననున్నట్లు మండల కన్వీనర్ ఈరన్న, మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఉగ్రే గౌడ్ తెలిపారు. రత్నగిరిలో విగ్రహ ఆవిష్కరణ అనంతరం మడకశిర మున్సిపాలిటీ పరిధిలోని బేగార్లపల్లిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొని అనంతరం బేగార్లపల్లి వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ప్రసంగించనున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి మండలంలోని కూటమి నేతలు కార్యకర్తలు ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# భైరవాని తిప్ప ప్రాజెక్ట్ సందర్శించిన ఆర్డిఓ వసంత బాబు

- అధికారులు కు పలు సూచనలు ఆదేశించిన వైనం - ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా గట్టిచర్యలు





అధికారులుకు పలు సూచనలు అందిస్తున్న ఆర్డీవో వసంత బాబు, ప్రాజెక్టు వివరాలు అధికారులును అడిగి తెలుసుకుంటున్న ఆర్డీవో

గుమ్మఘట్ట అక్టోబర్ 26 ప్రభాతవార్త

భైరవాని తిప్ప ప్రాజెక్ట్ ను ఆదివారం ఆర్డిఓ వసంత బాబు రూరల్ సీఐ వెంకటరమణ పలువురు అధికారులు నాయకులు సందర్శించారు భైరవాని తిప్ప ప్రాజెక్ట్ ఇప్పటికే కర్ణాటక ప్రాంతమైన భారీగా వర్షాలు కురిసి ఎగువ నుండి వచ్చిన వరదనీరుతో భైరవానితిప్ప ప్రాజెక్టు ప్రస్తుతం నిండుకుండలా రెండు టీఎంసీలు సామర్థం కలిగిన భైరవానితిప్ప ప్రాజెక్ట్ కళ్యాణదుర్గం రాయదుర్గం నియోజకవర్గ ప్రజలకు ఆయాకట్టు రైతులుకు గొప్ప వరమని చెప్పవచ్చు అయితే భైరవానితిప్ప ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం 5,6 ,7 ,8, గేట్ల ద్వారా ఒక్క అడుగు మేర వేదవతి హాగరికి దిగువ భాగానికి నీరును వదిలారు 3050 క్యూసెక్కుల వరద నీరు వేగంగా భైరవాని తిప్ప ప్రాజెక్టుకు పరుగులు పెడుతుండగా ఆయాకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఆదివారం భైరవాని తిప్ప ప్రాజెక్టు సందర్శించడానికి వచ్చినటువంటి ఆర్డిఓ వసంత బాబు భైరవానితిప్ప ప్రాజెక్ట్ యొక్క వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు బ్రహ్మసముద్రం మండలం పరిధిలోని ఉన్నటువంటి గ్రామాలకు భైరవానితిప్ప ప్రాజెక్టు మీదుగానే వెళ్లాల్సి వస్తున్నదని ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా రెండు మండలాలు పోలీస్ డిపార్ట్మెంట్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి కావలసినటువంటి సౌకర్యాలను వెంటనే కల్పించాలని లైట్లు వాహనదారులకు అనౌన్స్మెంట్ మైకులు ట్రాఫిక్ నియంత్రణ ఫ్లెక్సీ హెచ్చరిక బోర్డులు బారికేడ్ల ఏర్పాట్లను వాహనాలు పార్కింగ్ స్థలాలు సందర్శకులకు మైకుల ద్వారా పలు సూచనలు ఇవ్వాలని వివిధ శాఖ అధికారులకు ఆదేశించారు పోలీసు శాఖ లో రూరల్ సీఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ఐదు మండలాల సబ్ ఇన్స్పెక్టర్లను రంగంలోకి దింపి ఆదివారం సందర్శికులు ట్రాఫిక్ నియంత్రణ పార్కింగ్ స్థలాలను భారీకేడ్ల ను వివిధ రకాల పనులను పరిశీలించి ఇందుకు కావలసిన సిబ్బందిని డి.ఎస్.పి రవిబాబు తో మాట్లాడి బ్రహ్మసముద్రం గుమ్మఘట్ట పరిధి లో ఉన్నటువంటి సబ్ ఇన్స్పెక్టర్లను రోజుకొకరు నియమిస్తూ అవసరమైతే రెండు సర్కిల్లో నుండి రోజుకు ఒక సబ్ ఇన్స్పెక్టర్లను నియమించవచ్చని రాకపోకలకు అంతరాయం కలుగకుండా పార్కింగ్ స్థలాలు వివిధ రకాలుగా సందర్శికులు దుర్ఘటనలకు పాల్పడకుండా అరికట్టవచ్చని పరిశీలించారు భైరవానితిప్ప ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడంతో ప్రజలు రైతులు సందర్శికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రాజెక్టును సందర్శించారు ఆదివారం కనుక సందర్శికులు ఎక్కువై ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది బ్రహ్మసముద్రం మండలానికి సుమారు 15 గ్రామాలకు ఇదే మార్గం గుండా వెళ్లాల్సి ఉండగా ప్రయాణికులు ఇబ్బంది పడకుండా పోలీసులు ప్రణాళికలు వేస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంత బాబు, తహాశీల్దార్ రజాక్ వలి, రూరల్ సిఐ వెంకట రమణ, ఎస్సై లు ఈశ్వరయ్య, నాగమదు, గురుప్రసాద్ రెడ్డి, నవీన్ కుమార్,డీఈ గీతలక్ష్మీ ,జెఈ హరిష్, క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న,వీరాపురం సర్పంచ్ నాగరాజు,బేలోడు సంజీవ,ఆయా కట్టు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించి తీరాలి

-బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రాచెర్ల హరి
-ఉరవకొండలో భారీ ఎత్తున వాల్మీకుల సమీక్షా సమావేశం



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రాచెర్ల హరి

ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త

వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాలని బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు చంద్రాచెర్ల హరి డిమాండ్ చేశారు. పట్టణంలోని వాల్మీకి కళ్యాణ మండపంలో ఆదివారం బహుజన యువసేన ఆధ్వర్యంలో ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాలకు చెందిన వాల్మీకుల సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రాచెర్ల హరి మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరిస్తామని మోసం చేస్తూ వస్తున్నాయని వాపోయారు. పార్టీలు వాల్మీకులను ఓటు బ్యాంకుగా చూసి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తరువాత ఎస్టీ రిజర్వేషన్ అంశాన్ని గాలికి వదిలేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణకై ఐక్యంగా గ్రామస్థాయి నుండి మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి వరకు ఉద్యమాన్ని నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణతో వాల్మీకులు ఆర్థికంగా, సామాజికంగా, విద్యా, ఉద్యోగాలు, రాజకీయంగా ఎదగడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించుకొని ఐకమత్యంగా ఉద్యమ కార్యచరణను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వాల్మీకి నాయకులు డి.సురేష్, నారాయణప్ప, ముండాస్ ఓబులేసు, సుశీలమ్మ, ఇంద్రావతి సురేంద్ర, దిద్దేకుంట రామాంజినేయులు, శ్రీరాములు, చుక్క రాజు, శ్రీలేఖ, టీచర్ హనుమప్ప, వన్నూరు, రామాంజినేయులు, మోపిడి రామకృష్ణ, కళ్యాణదుర్గం వెంకటేష్, కందేపల్లి రమేష్, బసవయ్య, విడపనకల్లు సత్తి, బి.సి.మల్లి తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్లు అరెస్ట్

డి.హిరెహాళ్ అక్టోబరు 26 ప్రభాతవార్త

పేకాటరాయుళ్లను అరెస్టుచేసి వారి వద్ద నుండి నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు ఎస్సై గురుప్రసాద్ రెడ్డి చెప్పారు. ఎస్సై అందించిన వివరాల మేరకు ఆదివారం డి. హిరెహాళ్ మండలం ఫసగుడం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్టు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి దాడిచేసి పట్టుకోవడం జరిగిందని ఎస్సై చెప్పారు. అదే గ్రామానికి చెందిన 6 మంది పేకాట ఆడుతుండగా అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 14500లు నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది నాగరాజు, మల్లికార్జున , రామాంజనేయులు, కృష్ణారెడ్డి, రమేష్ పాల్గొన్నట్లు ఎస్సై చెప్పారు.

# విడపనకల్లు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



విలేఖరులతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు హరిప్రసాద్ యాదవ్

ఉరవకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త

విడపనకల్లు ఏపీ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ వార్డెన్‌పై జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు హరిప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన హాస్టల్‌ను సందర్శించగా వార్డెన్ విధుల్లో లేకపోవడంతో ఆయన బయటి నుండే విద్యార్థినులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ బాలికల హాస్టల్‌లో విద్యార్థినులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలుస్తోందన్నారు. విద్యార్థినులకు కడుపు నిండా అన్నం కూడా పెట్టడం లేదని, మంచినీళ్లు సైతం బయటి నుండి తెచ్చుకోవాల్సి వస్తోందని, చికెన్ సైతం సక్రమంగా అందించడంలేదని ఇదేమని విద్యార్థినులు అడిగితే వార్డెన్ బండ బూతులు తిడుతున్నారని తెలిసిందన్నారు. హాస్టల్‌కు ప్రహరిగోడ లేకపోవడంతో విద్యార్థినులు రాత్రిపూట బిక్కుబిక్కు మంటూ ఉండాల్సిన పరిస్థితి నెలకొందని, వార్డెన్‌తోపాటు పార్ట్‌టైం టీచర్ రావడంలేదని వారు వారికి ఇష్టమొచ్చినపుడు వచ్చి పోతుంటారని విద్యార్థినులు చెబుతున్నారన్నారు. తాను వార్డెన్‌కు ఫోన్ చేస్తే నేనే ఇపుడు అందుబాటులో లేను మీరు మరోసారి రండని చెబుతున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని హరిప్రసాద్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు



వాహనదారులకు హెచ్చరిస్తున్న వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్

ధర్మవరంటౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు పట్టణ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో ఆదివారం ట్రిబుల్ రైడింగ్, మైనర్లు బైకులు నడపడం, లైసెన్సు లేని వాహనాలు మొత్తం 28 ద్విచక్రవాహనాలను పట్టుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... పట్టణంలో మైనర్లు ద్విచక్రవాహనాలు నడిపితే బైకులను సీజ్ చేస్తామన్నారు. ద్విచక్రవాహనాలలో ముగ్గురు వెళితే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. చాలామంది ద్విచక్రవాహనదారులు లైసెన్సులు లేకుండా బైకులు నడుపుతున్నారని అలాంటి వారికి జరిమానా తప్పదన్నారు. ప్రతిఒక్కరూ లైసెన్సులు తీసుకోవాలని లైసెన్స్ లేకుండా వాహనం నడిపేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారు జాగ్రత్తగా ఉండాలి. హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి. యువత ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపకూడదు అని సూచించారు. సురక్షితమైన ప్రయాణం కోసం ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సీఐ నాగేంద్రప్రసాద్ సూచించారు

# 11 పంచాయతీలలో వైకాపా నాయకులచే రచ్చబండ కార్యక్రమం

అమరాపురం అక్టోబర్ 26 ప్రభాతవార్త



రచ్చబండ కార్యక్రమం దృశ్యం

మండల వ్యాప్తంగా 11 గ్రామపంచాయతీ కేంద్రాలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రచ్చబండ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమం లో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించడమైనది అమరాపురం మండలంలోని 11 పంచాయతీ పరిధిలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీ సత్య సాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలకప్ప , రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంత రాజు, మరియు మండల పార్టీ అధ్యక్షులు త్రిలోకనాథ్ పర్యవేక్షణలో అమరాపురం మండలంలోని 11 పంచాయతీల కన్వీనర్ల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని స్థానిక నాయకులు తెలిపారు. అమరాపురం నందు రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్ పర్యవేక్షణలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గస్థాయి ఎస్సీ సెల్ సెల్ అధ్యక్షులు బి సి సెల్ అధ్యక్షుడు శివ కుమార్, రాష్ట్రస్థాయి మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, మండలంలోని ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీలు సర్పంచులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కన్వీనర్లు మండలంలోని పంచాయతీల ఇంచార్జీలు పంచాయతీ పరిధిలో అనుబంధ కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దె నాయక్

కళ్యాణదుర్గం అక్టోబర్ 26 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామానికి చెందిన రమేష్ కు మూడు రోజుల క్రితం బైక్ ప్రమాదం జరిగి తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం ప్రస్తుతం బెంగళూరులోని సెయింట్ జాన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్నీ చాపిరి గ్రామస్తులు ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ దృష్టికి తీసుకొచ్చారు. రోడ్డు ప్రమాద బాధితుడు రమేష్ దినసరి కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవారని, ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న రమేష్ ప్రమాదానికి గురి కావడంతో బాధిత కుటుంబ పరిస్థితి చాలా ఇబ్బంది కరంగా మారిందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. బాధిత కుటుంబ బాధలకు స్పందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ. 35వేలు చెక్ ను ట్రస్ట్ కార్యాలయంలో అందించారు. ఆపదలో ఆపన్న హస్తం అందించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో: ట్రస్ట్ సభ్యులు తిప్పేస్వామి, లక్ష్మన్న, చిరంజీవి, చాపిరి గ్రామస్థులు శ్రీరాములు, మూర్తి, నీలకంఠ, ఎర్రిస్వామి,కొల్లప్ప,హనుమంతు,నాగరాజు, రామాంజినేయులు, గంగన్న,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

